




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

మంగళవారం 6 మే 2025


# బీహెచ్ఈఎల్ ఫ్లైఓవర్ ను ప్రారంభించిన కేంద్రమంత్రి నితిన్ గట్కారి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం రామచంద్రాపురం పట్టణ పరిధిలోని లింగంపల్లి చౌరస్తాలోని బీహెచ్ఈఎల్ వద్దగల నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జిని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లాంచనంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా బీహెచ్ఈఎల్ సర్కిల్ వద్ద జరిగే అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు బీహెచ్ఈఎల్ కు చేరుకున్న కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సిఎస్ రామకృష్ణారావుకు లకు ఇక్రిసాట్ లో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ, ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చేతులమీదుగా బీహెచ్ఈఎల్, లింగంపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి ని ప్రారంభించారు. లింగంపల్లి ఫ్లైఓవర్ ను జాతికి అంకితం చేసిన



కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఫ్లైఓవర్ బ్రిడ్జిపై పయనించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్, చేవెళ్ల ఎంపీలు సురేష్ షెట్కర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, పటాన్ చెరు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, అరికెపూడి గాంధీ, ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# భూసమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దాలి

- ఒక నెలలో మీ భూ సమస్యలన్నీ పరిష్కారం
- భూ సమస్యల దరఖాస్తుల అనంతరం అధికారుల క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం : కలెక్టర్ క్రాంతి వల్లూరు
- ప్రజల భూ సమస్యలు తీర్చేది భూ భారతి
- భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి: టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

మిగతా 4లో



# ఈ నెల 20 వరకు రెవెన్యూ సదస్సులు : జిల్లా కలెక్టర్...మను చౌదరి



మిగతా 8లో



# అకాల వర్షంతో నష్టపోయిన రైతన్నలను ఆదుకుంటాం

- తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తది
- పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేస్తాం
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం : మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



మిగతా 4లో

సూర్య
www.suryaa.com
మంగళవారం
6 మే 2025

# దళిత యువకుడిపై దాడి హేయమైన చర్య

## -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ - మతోన్మాదుల చేతిలో గాయపడ్డ దళిత యు- ువకుడిని పరామర్శ - నిందితులను కఠినంగా శిక్షించాలని చేర్యాలలో సీపీఐ రాస్తారోకో



చేర్యాల : చేర్యాల మండలం వేచరేణి ఎల్లదాస్ నగర్ లో బేడ బుడిగ జంగాల కులానికి చెందిన దళిత యువకుడు ఉబిది అజయ్ పై బిజెపి, ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ కు చెందిన మతోన్మాద గుండాలు చేసిన దాడి సంఘటనను సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తీవ్రంగా ఖండించారు. సోమవారం చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలో దళిత యువకుడిని, అతని తల్లిని సిపిఐ బృందం పరామర్శించి అతనికి, వాళ్ల తల్లికి నూతన వస్త్రాలు అందజేశారు. అనంతరం అజయ్ పై దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో అంగడి బజారు ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత యువకుడిపై జరిగిన దాడి హేయమైన చర్య అని ఈ దాడికి కారణమైన వీహెచ్ పి,ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, బిజెపి నాయకులను అరెస్టు చేసి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు హత్యా యత్నం, పౌర హక్కుల భంగం పలు సెక్షన్ ల కింద కేసు నమోదు చేసి వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని మరలా భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా కఠిన శిక్షలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఘటన విషయంలో బిజెపి పెద్దలు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ రఘునందన్ రావు లు కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారనే అనుమానం ఉన్నదని ఆరోపించారు. ఎక్కడో ఉత్తర ప్రదేశ్ లో జరిగే ఈ మారణకాండ తెలంగాణలోని సిద్దిపేట జిల్లా, చేర్యాల మండలంలో జరగడం చాలా దురదృష్టకరమని ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసులు యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడిలో ఇరవై మందికి పైగా ఉంటే తొమ్మిది మందిని మాత్రమే అరెస్టు చేసి మిగతా వారిని ఇంకా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. వారిని త్వరగా అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు పంపించాలని లేని యెడల సిపిఐ ఆధ్వర్యంలో దళిత సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, వలబోజు నరసింహ చారి, గోమరపు నర్సయ్య, ఎగుర్ల ఎల్లయ్య, నీలకంఠం బాపురాజు, నంగి సత్తయ్య, సిరిగిరి రాజు, పల్లా సీతారామయ్య, ముద్దల యాదయ్య, చింతల నర్సింహులు,అందె యాదవ్వ, ఇస్తారి, లచ్చయ్య, రాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు గుర్తింపు కార్డుల నమోదు ప్రక్రియ ప్రారంభం



మద్దూర్/మేజర్ న్యూస్ : రైతులకు గుర్తింపు కార్డుల నమోదు ప్రక్రియ ప్రారంభమైనట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో బూరెల రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధార్ తరహాలో రైతులకు 11 అంకెల విశిష్ట గుర్తింపు కార్డులు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతుల నమోదు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించడం ఇది కేవలం కేంద్ర ప్రభుత్వం ద్వారా వ్యవసాయ పథకాలు పీఎం కి పంటల బీమా మౌలిక సదుపాయాల కల్పన పథకాలు అమలు చేస్తుందన్నారు. భూమి పట్టాదార్ పాస్బుక్ కలిగివున్న రైతులందరూ ఏఈఓ ల ద్వారా లేదా మద్దూర్ రైతు వేదికకు వెళ్లి వివరాలు నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. వీటికి కావలసినవి ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ లింక్ చేసిన ఫోన్ నెంబర్ వెంట తీసుకురావాలని సూచించారు. అనంతరం లబ్ధిదారునికి ఓటిపి వచ్చిన తర్వాత ఈ విశిష్ట గుర్తింపు కార్డు సంఖ్యను కేటాయించడం జరుగుతుందన్నారు. ఇది కేవలం కేంద్ర ప్రభుత్వ పథకాలకు మాత్రమేనని రాష్ట్ర ప్రభుత్వం సంబంధించిన రైతు బీమా రైతు భరోసా రుణమాఫీ లాంటి పథకాలకు ఎలాంటి సంబంధం ఉండదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రాజు, కల్పన, అనూష, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం, వెంకటాపూర్ గ్రామంలో సోమవారం నాడు మాజీ ఎంపిటీసి ఒగ్గు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి స్పోర్ట్స్ చైర్మెన్ శివసేన రెడ్డి, సీడీసీ చైర్మెన్ గడీల రాంరెడ్డి, పాల్గొని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల ఈరోజు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సోదరులకు, అలాగే మహిళలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్, కోఆప్షన్ సభ్యులు ఖలీల్, వెంకటేశం, కుమార్, ప్రేమానందం, పోచన్న, రాము, అనిల్ రెడ్డి, హరికాంత్, మరియు ముఖ్య కార్యకర్తలు, గ్రామ ప్రజలు, నాయకులు తదితరలు పాల్గొన్నారు.




# ఆర్థిక సాయం అందజేత



తోగుట, మేజర్ న్యూస్ : మండ ల కేంద్రానికి చెందిన చిలువేరి నరేష్ గౌడ్ ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గురై ఇటీవల ఆత్మహత్య చేసుకున్న కారణంగా సోమవారం రోజున బాధిత కుటుంబ సభ్యులను విజేత యూత్ సభ్యులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ. రెండు వేల రూపాయల ఆర్థిక సహాయం తో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు

మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : ఈ నెల 4 న కురిసిన అకాల భారీ వర్షంతో నష్టపోయిన రైతుల బాధలను తెలియజేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం రోజున స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు సాన తిరుపతి మాట్లాడుతూ ప్రకృతి విలయతాండానికి రైతులు ఉక్కిరిబిక్కిరి అయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఆరుగాలం కష్టపడి పంట చేతికి వచ్చిన దశలో వడగండ్ల వానతో పాటు బీకర గాలి దుమారంతో వరి పంట నేలకొరిగిందన్నారు.మామిడి తోటలు భారీగా నష్టపోయినట్లు చెప్పారు.విద్యుత్ స్థంబాలు నెల కరిగి విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడినట్లు తెలిపారు.పంట నష్టపోయిన ఏ ఒక రైతుకు అన్యాయం జరుగకుండా పంట నష్టాన్ని అంచనా వేయాలని కోరారు.ప్రజల కోసమే పని చేస్తున్నామంటూ చెప్తున్న కాంగ్రెస్ రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మొగుళ్ళ స్వామి, మొగుళ్ళ మల్లేశం,బయ్యారం రమేష్,మద్దెల రోశయ్య,కానుగంటి శ్రీనివాస్, తోకల శ్రీనివాస్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# పాస్ ఫోర్ట్ పోయింది... దొరుకుతే ఇవ్వండి

గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రయాణం చేస్తుంటే తన పాస్ పోర్ట్ పోయిందని దొరుకుతే ఇవ్వండి అని బొల్లారం మున్సిపల్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ నివాసం ఉంటున్న హైరా సుమలత కోరారు.హైరా సుమలత తెలిపిన వివరాల ప్రకారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ కాలనీ నుండి నిజాంపేట్ వెళ్తున్న సమయంలో వెంకట్ రెడ్డి నగర్ కాలనీలో తన పాస్ పోర్ట్ పోయిందని ఒకవేళ ఎవరికైన దొరుకుతే తనకు తిరిగి ఇవ్వాల్సిందిగా అన్నారు. తన పాస్ పోర్ట్ నెంబర్ %వీ%8540753 అని,ఒకవేళ ఎవరికైన తన పాస్ పోర్ట్ దొరుకుతే మున్సిపల్ పరిధిలోని ఇంటీ నెంబర్ 3-281, లేదా మొబైల్ నెంబర్ 6309702813 కి సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు.

# రెండు రోజుల పాటు వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవాలు



సిద్దిపేట:మేజర్ న్యూస్: మంగళ,బుధవారం రెండు రోజుల పాటు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నామని ఆర్య వైశ్య భవన కమిటీ అధ్యక్షులు అయిత బాల్ రాజేశం, ప్రధాన కార్యదర్శి పోశెట్టి శ్రీకాంత్ తెలిపారు.సోమవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సిద్దిపేటలో ఇంటి ఇంటికి కరపత్రాలు పంపిణీ చేస్తున్నామని అలాగే భక్తులందరికీ ప్రతి ఇంటికి ఒక వాసవి మాత చిత్రపటాన్ని ఉప్పల శ్రీనివాస్ గుప్త సౌజన్యంతో అందిస్తున్నామన్నారు.మంగళవారం ఉదయం స్థానిక వైశ్య భవనం నుండి బైక్ ర్యాలీ ఉంటుందని తర్వాత అభిషేకాలు,కుంకుమార్చన మొదలగు కార్యక్రమాలు ఉంటాయన్నారు.భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మధ్యాహ్నం అమ్మవారి ప్రసాదంగా భోజన ప్రసాదాలు ఏర్పాటు చేశామన్నారు.బుధవారం సాయంత్రం రెండు వేల మంది మహిళలతో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని చెప్పారు.ప్రతి ఒక్కరూ వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో కోశాధికారి గంప కృష్ణ మూర్తి,ఉపాధ్యక్షులు చింత రాజేంద్ర ప్రసాద్,సహాయ కార్యదర్శి జూలూరి శ్రీనివాస్,చకిలం రవి,పిఆర్ఓ పోకల రాజేశం,గౌరీ శెట్టి దామోదర్,చొక్కారపు శ్రీధర్,మంకాల నవీన్ కుమార్,దాస శ్రీనివాస్,వనిత క్లబ్ అధ్యక్షురాలు మంజుల,యూత్ క్లబ్ అధ్యక్షులు శివ శంకర్ పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

**- పోటీలను ప్రారంభించిన కొల్లూరి అమృత సత్తయ్య దంపతులు - పోటిల్లో పాల్గొంటున్న 18 వాలీబాల్ జట్లు**





రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ఆదివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. తెల్లాపూర్ మున్సిపాలిటీ ఇంద్రానగర్ పరిధిలోని గద్దర్ సర్కిల్ లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ టోర్నమెంటులో మొత్తం 18 వాలీబాల్ జట్లు పాల్గొంటున్నాయి. ఈ రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు కొల్లూరి అమృత సత్తయ్య దంపతులు అతిథులతో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభోత్సవం చేశారు. టాస్ వేసి వారు మొదటి మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ నెల 6 నుండి 8 వరకు మూడు రోజుల పాటు అమృత సత్తయ్య కొల్లూరు ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 8న వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం నిర్వహించి, విజేతలకు



బహుమతులను అందజేస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆస్క్ వ్యవస్థాపకులు కొల్లూరు సత్తయ్య, మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్, ఏసిపి గంగాధర్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ కార్పొరేటర్ రాగం నాగేందర్, కాంగ్రెస్ నేత బూరగడ్డ నగేష్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎల్.రవీందర్, వాలీబాల్ సంఘం నాయకుడు ఎల్లయ్య, క్రీడాకారులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతలకు అవగాహన కార్యక్రమం



రామాయంపేట మేజర్ న్యూస్ : ఆరుగాలం కష్టపడుతూ వ్యవసాయం చేస్తున్నటువంటి చిన్న సన్న కారు రైతుల అభివృద్దే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని క్షేత్రస్థాయిలో రైతుల యొక్క సమస్యలను తెలుసుకొని ప్రభుత్వానికి చేరవేసే బాధ్యత తమ వ్యవసాయ కమిషన్ పైన ఉందని వ్యవసాయ కమిషన్ సభ్యుడు రాములు నాయక్ పేర్కొన్నారు సోమవారం నాడు రైతు వేదిక రామాయంపేట మండలం రాయలాపూర్ నిర్వహించినటువంటి రైతు ముంగిట్లో శాస్త్రవేత్త లు కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వ్యవసాయ కమిషన్ సభ్యుడు రాములు నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో వస్తున్నటువంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటుగా క్షేత్రస్థాయిలో చిన్న సన్నకారు రైతుల యొక్క ఆదాయం పెంపొందించే విధంగా, రైతులకు సహాయపడే విధంగా రైతుల అవసరాలు తీర్చే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కమిషన్ ద్వారా రైతుల యొక్క అభ్యున్నతికి క్షేత్రస్థాయిలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించే విధంగా వ్యవసాయ కమిషన్ పనిచేస్తుందని వానాకాలానికి ముందస్తుగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని జరుగుతున్నటువంటి పరిశోధన ఫలితాలను మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో రైతులకు అందించే విధంగా విశ్వవిద్యాలయంలోని శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలనందు ఈ రైతు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం రైతులు మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడడం వల్ల అధిక దుష్ప్రభావాలతో పాటుగా వాతావరణ కాలుష్యం నీటి కాలుష్యం నేల కాలుష్యం ఏర్పడి రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరిగి భూసారం దెబ్బతింటుందని వీటిని నివారించడానికి ఇలాంటి అవగాహన సదస్సులు ఉపయోగపడతాయని, ఎక్కడ లేని విధంగా నేల సారాన్ని సంరక్షించడానికి జీలుగా జనుము వంటి పచ్చిరొట్ట పంటలకు సబ్సిడీపై త్వరలోనే అందిస్తుందని తెలిపారు ముఖ్యంగా రసాయన ఎరువులు పురుగు మందులు అధికంగా వాడడం వలన వాటి ద్వారా పండించినటువంటి కూరగాయలను ఆహార పదార్థాలను స్వీకరించడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని అదేవిధంగా పంట మార్పిడి చేయాలని ముఖ్యంగా చిరుధాన్యాల వైపు మొగ్గు చూపాలని ఈ పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఈ పంటలను పండించడం ద్వారా రైతులకు అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు అదేవిధంగా క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు రైతుల సమస్యల పరిష్కారానికి వ్యవసాయ శాఖ ద్వారా తమ కమిషన్ ద్వారా ప్రభుత్వానికి నివేదికను అందజేసి రైతులకు మరిన్ని విస్తరణ సేవలు అందించడానికి వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ విశ్వవిద్యాలయం సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ విన్సెంట్ వినయ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు వచ్చే వర్షాకాలానికి సంబంధించి ముందస్తుగానే సాంకేతిక సలహాలను అందించినట్టయితే రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటుగా అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని ప్రభుత్వ ఆదేశాల అనుసారం జిల్లా వ్యాప్తంగా ఇలాంటి అవగాహన సదస్సులు రైతు వేదికల





ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల చేత ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలు ఈరోజు నుండి వచ్చేనెల 13వ తేదీ వరకు నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని రైతులు అధిక సంఖ్యలో హాజరై వినియోగించుకోవాలని తెలిపారు.వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త శోభారాణి మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్నటువంటి వ్యవసాయ పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేయాలని ఉద్దేశంతో గౌరవ వైస్ ఛాన్సర్ గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను రైతు వేదికల ద్వారా వ్యవసాయ శాఖ సాంకేతిక సహకారంతో నిర్వహిస్తున్నామని నేల సంరక్షణ, నియమిత మోతాదులో ఎరువుల వాడకం, పంటల మార్పిడి, సరైన మోతాదులో సాగునీటి వినియోగం, చెట్ల పెంపకం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా విత్తనాలు కొనేటప్పుడు లైసెన్సు కలిగిన డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన విత్తనాలకు పురుగుమందులకు ఎరువులకు సంబంధించి బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ డివిజన్ పరిధిలో గల వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు రాయలపూర్ రైతు వేదిక క్లస్టర్ పరిధిలో గల రైతులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడరాదు

## ప్రభుత్వం ఆదుకొంటుంది

### : కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మద్దెల రాజేశం



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ఈ నెల 4 న కురిసిన అకాల వర్షంతో నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల రాజేశం సోమవారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. రైతులు ఎవరు అధైర్య పడరాదనీ సూచించారు. ప్రభుత్వం త్వరలోనే అధికారులచే పంట నష్టం అంచనా వేయించి ప్రతి రైతుకు నష్ట పరిహారం చెల్లించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు చేపడతారని అన్నారు .ప్రతి పక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మరాదని సూచించారు.ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఆరుగాలం కష్టించి పంట చేతికి వచ్చిన దశలో వడగండ్ల వానతో పాటు బీకర గాలి దుమారంతో వరి పంటతో పాటు మామిడి తోటలు భారీగా నష్టపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.కొన్ని ప్రాంతాల్లో పిడుగు పాటుకు ప్రాణ నష్టం కలగడం బాధాకరమన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

## హాజరైన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



మర్కుక్ మేజర్ న్యూస్: కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు పేద ఆడబిడ్డలున్న తల్లిదండ్రులకు వరంల మారిందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మర్కుక్ రైతు వేదికలో 81 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి,వంటిమామిడి మార్కెట్ చైర్మన్ విజయ మోహన్, వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ర్యాకం యాదగిరి, పత్తి నర్సింలు,సీనియర్ నాయకులు పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి ,మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మలేష్ గౌడ్, పద్మ నర్సింలు,క్రాంతి కుమార్,కిషన్,లక్ష్మణ్ మలేష్,స్వామి బాలకిషన్ ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : పేదింటి ఆడపడుచులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలో రైతు వేదికలో సోమవారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు హాజరై లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను వారి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మార్వో సుజాత,ఆర్ఐ సత్యనారాయణ,రెడ్డమైన రవీందర్,మాజీ ఎంపిటిసి ఇండ్ల కనకయ్య,తూం మహేందర్,కోల ఉపేందర్,కొంత కరుణాకర్,రవి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దాలి

◆ ఒక నెలలో మీ భూ సమస్యలన్నీ పరిష్కారం ◆ భూ సమస్యల దరఖాస్తుల అనంతరం అధికారుల క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం : కలెక్టర్ క్రాంతి వల్లూరు ◆ ప్రజల భూ సమస్యలు తీర్చేది భూ భారతి ◆ భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి: టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

కొండాపూర్ మేజర్ న్యూస్: భూ భారతి రెవెన్యూ సదస్సును జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో కలెక్టర్ క్రాంతి వల్లూరు, టీజీఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డిలు ప్రారంభించారు.

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు.

భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తొగర్ పల్లి, అలియాబాద్ గ్రామల్లో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ క్రాంతి వల్లూరు, టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి తో పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ భూభారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి జనవరి 4 తారీఖున ప్రకటించబడి ఏప్రిల్ 14న అమల్లోకి వచ్చింది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి జిల్లా లో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా ఎన్నిక చేయడం జరిగింది. అందులో భాగంగా మన సంగారెడ్డి జిల్లాలో కొండాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా నిర్ణయించడం జరిగిందన్నారు .








జిల్లాలో భూ సమస్యలేని మండలం గా కొండాపూర్ ను తీర్చిదిద్దాలని అధికారులకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులపై అధికారులను టీం గా తయారు చేసామని తెలిపారు.రెవెన్యూ సదస్సులు అనంతరం ఒక నెల సమయంలోపల భూ సమస్యలన్నీ భూభారత చట్టంతో పరిష్కరిస్తామన్నారు. భూ సమస్యల కోసం ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను అధికారులు, సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో వెళ్లి సమస్యను పరిష్కరిస్తారన్నారు. ఏలాంటి భూ సమస్యలైనా సత్వరమే పరిష్కరించాలన్నారు. రైతులు భూభారతి చట్టంలోని నియమాలన్నిటిని అవగాహన కలిగి ఉండాలన్నారు.

ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు తీసుకోవడానిక రెవెన్యూ సదస్సులలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, టి జి ఐ ఐ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి లు పరిశీలించారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను కొండాపూర్ మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పైలెట్ మండలంలో సదస్సులు పూ-ర్తయ్యాక, జిల్లాలోని అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తారని అన్నారు. టీజీఐఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు భూ సమస్యలను నిర్లక్ష్యం చేశాయని, రైతులను కార్యాలయాల చుట్టూ కోర్టుల చుట్టూ తింపుతూ ఉండేవన్నారు. కానీ ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే అధికారులు వచ్చి భూ సమస్యల్ని పరిష్కరిస్తారన్నారు.

దరఖాస్తులు తీసుకోవడంతో పాటు ప్రతి దరఖాస్తుకు రసీదు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకతీతంగా అన్ని భూ సమస్యలను పరిష్కరించాలన్నారు.ఇచ్చిన దరఖాస్తుల్లో ఏలాంటి తప్పుడు లేకుండా చేసి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సదస్సులో సంగారెడ్డి ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, తాసిల్దార్ అశోక్, ఎంపీడీవో శ్రీనివాస్. ఎంపీ ఓ శ్రీనివాస్. ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు. సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్. ఉప తాసిల్దార్ మంత్రి ప్రదీప్. ఆర్ఐ రాజు. పంచాయతీ కార్యదర్శులు కటకం శ్రీనివాస్. నర్సమ్మ. రజిని. మంజుల. కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి. మల్లారెడ్డి. వెంకటేశం గౌడ్. నర్సింలు. సునీల్. శివారెడ్డి. ఆసుపత్రి సిబ్బంది. అంగన్వాడీ టీచర్స్ డ్వాక్రా మహిళలు. రైతులు రైతు సంఘం నాయకులు, ప్రజలు ప్రజా ప్రతినిధులు రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతన్నలను ఆదుకుంటాం

✦ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తది ✦ పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేస్తాం ✦ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం : మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..అకాల వర్షంతో నష్టపోయిన రైతన్నలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని సోమవారం మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అకాల వర్షం, ఈదురు గాలులతో పంట నష్టపోయిన రైతులను పంట నష్టపరిహారంతో పాటు అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెల్తామని ఆయన అన్నారు. తడిసిన ప్రతి ధాన్యపు గింజను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని, రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తినా ప్రభుత్వం ఆదుకుంటుందని తెలియజేశారు. అంతే కాకుండా ప్రభుత్వం నుండి రైతులకు రావాల్సిన నష్టపరిహారం ఇప్పించడంలో ప్రభుత్వంతో మాట్లాడి నష్టపరిహారం అందాల్సిన ప్రతి యొక్క రైతుకు ఇప్పించేందుకు చొరవ తీసుకుంటానని స్పష్టం చేశారు.

## నేషనల్ హ్యాండ్ బాల్ టోర్నీకి మద్దూర్ క్రీడాకారుడు ఎంపిక



మద్దూర్/మేజర్ న్యూస్ : నేషనల్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్ కు మద్దూరు మండల కేంద్రానికి చెందిన బెజాడి కార్తీక్ గౌతమ్ రెడ్డి ఎంపికైనట్లు మెదక్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆయన తెలిపారు. ఈనెల 9 నుంచి 12వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలో జరిగే టోర్నమెంట్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున పాల్గొననున్నట్లు తెలిపారు. సౌత్ జోనల్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్ కు ఎంపికైన కార్తీక్ గౌతమ్ రెడ్డి ని హ్యాండ్ బాల్ సిద్దిపేట జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కందుకూరి ఉపేందర్ గుప్తా, దామెర మల్లేశం, చైర్మన్ బొడగం శ్రీనివాస్ గౌడ్ అసోసియేషన్ సభ్యులు గ్రామస్తులు అభినందించారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి కలెక్టర్

- ఆధారాలతో దరఖాస్తు సమర్పించండి. - సమస్యల సత్వర పరిష్కరానికి సహకరించండి. : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా చిల్పిచేడ్ మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం మెదక్ జిల్లా చిలిపి చేడు మండలం రహీం గూడ, రాందాస్ గూడ గ్రామాలలో నిర్వహించిన సదస్సులో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను చిల్పిచేడ్ మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పైలెట్ మండలంలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తారని అన్నారు. ఈ సదస్సులో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తహశీల్దార్ ఆంజనేయులు, సెక్రెటరీ సంజీవులు, డిప్యూటీ తాసిల్దార్ సఫి, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....చిల్పిచేడ్ మండలం సమ్మక్కపేట ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం చిల్పిచేడ్ మండలం సమ్మక్కపేట కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కేంద్ర నిర్వాహకులకు పలు సూచన చేస్తూ తేమ శాతం రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలించాలన్నారు తేమ శాతం వచ్చిన ఏ ఒక్క ధాన్యం గింజ కూడా కేంద్రాల్లో ఉండకుడదని .. కొనుగోలు లో ఎలాంటి ఆలస్యం జరగకూడదన్నారు ఒపీఎంఎస్ లో కూడా ఎప్పటికప్పుడు కొనుగోలు వివరాలు నమోదు చేయాలన్నారు రైతులు నాణ్యమైన పరిశుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలుకు తీసుకు వచ్చినట్లయితే నాణ్యమైన మద్దతు ధర లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, రానున్న 15 రోజులు ఎంతో కీలకమని, ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని, కొనుగోళ్ల ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఈ మేరకు కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ప్రతిరోజూ కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రైఫిల్ షూటింగ్, కిక్ బాక్సింగ్, షటిల్ బ్యాట్మెంటన్, ఊషూ, ఫుట్బాల్ క్రీడలను ఎమ్మెల్యే చింత ప్రభాకర్, సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్న ఫుట్బాల్, రైఫిల్ షూటింగ్ ఎన్.ఐ.ఎస్ కోచ్ మన్సూర్ అహ్మద్, కిక్ బాక్సింగ్ కోచ్ ముజీబ్ మాస్టర్, షటిల్ బ్యాట్మెంటన్ కోచ్ ఘనీ, కబడ్డీ కోచ్ సంగమేశ్వర్, ఊషు కోచ్ శ్రీనివాస్, ఫుట్బాల్ కోచ్ కృష్ణ లను అభినందించారు. జాతీయస్థాయి షూటింగ్ క్రీడాకారుడు జి. అభిషేక్ ను సన్మానించారు. కోచులు ఇస్తున్న ఉచిత శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బంగ్లా భారతి మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల కొరకు హాస్టల్లు (బాల, బాలికలకు) నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి హాస్టల్స్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ముజీబ్ మాస్టర్ విద్యార్థులు ప్రదర్శించిన కుంఫు డెమో విన్యాసాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ క్రీడాకారులకు క్రీడా సామాగ్రి కొనుగోలుకు ఆర్థిక సహాయం అంద జేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, నాయకుల శివరాజ్ పాటిల్, సుధీర్ రెడ్డి, ఆంజనేయులు, నాగుల విజయ్ కుమార్, అవినీష్, సాయి,సత్యనారాయణ,షఫీ,మహమూద్,కోటి,ఆరిఫ్, లావణ్య, శిక్షకులు,విద్యార్థులు,అధ్యాపక బృందం, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నా రు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామ వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రోజున జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సెంటర్ లో గన్ని బ్యాగ్ లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, వేయింగ్ మెషిన్స్, పాడి క్లీనర్లు, వేసవి కాలం దృష్టి కుండలో తాగునీటి వసతి, అకాల వర్షాలు వల్ల ధాన్యం తడవకుండా టార్ఫలిన్ షీట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. తేమశాతం చెక్ చేసి తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ వెరిఫై చేశారు. రైతులతో మాట్లాడారు ధాన్యం లోడ్ చెయ్యడం కోసం లారీలు కొరత ఉందని తెలపగా ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లతో మాట్లాడి సరిపడినన్ని లారీలు అందుబాటులో ఉంటే విధంగా చూసుకోవాలని అధికారులు ఆదేశించారు. కలెక్టర్ వెంట్ల డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, సెంటర్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కి వచ్చిన సమస్యలు త్వరగా పరిష్కరించాలి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి దోహదపడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ఫిర్యాదుదారుల నుంచి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్ల మరియు ఇతర అర్జీలు మొత్తం 78 వచ్చాయి. అర్జీదారులకు న్యాయం చేసి తిరిగి అర్జీ పెట్టుకోకుండా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

ఇట్టి కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షంతో నష్టపోయిన మామిడి తోటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని అక్కన్నపేట మండలంలో ఈ నెల 4 న ఆకస్మికంగా అధికగాలితో కూడిన వర్షం వలన దెబ్బతిన్న మామిడి తోటలను సోమవారం రోజున జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాలు గాలితో కూడిన వాన దానివలన జిల్లాలోని కొన్ని మండలాల్లో పరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవడం మరియు పంటలు దెబ్బ తినడం గుర్తించామన్నారు. సంబంధించి వ్యవసాయశాఖ మరియు ఉద్యానవనశాఖ అధికారులను రైతులకు సంబంధించిన వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి ఎక్కడెక్కడ పంటలు దెబ్బతిన్నాయో గుర్తించి త్వరగా రిపోర్ట్ ఇవ్వాల్సిందిగా ఆదేశించామన్నారు. నష్టపరిహారం చెల్లించేలా చర్యలు చేపడతామని తెలిపారు. కలెక్టర్ వెంట హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, అక్కన్నపేట తాసిల్దార్ తదితరులు ఉన్నారు.

# మహనీయుల విగ్రహాల ఏర్పాటు అభినందనీయం

## ✦ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ వెన్నెల

నర్సాపూర్-శివ్వంపేట : మేజర్ న్యూస్ : దేశంలోని పేద ప్రజలందరి తరుపున పోరాడి నిలిచిన మహనీయుల విగ్రహాలను వెనకబడిన మారుమూల గ్రామాలలో ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డాక్టర్ గద్దర్ వెన్నెల అన్నారు.హిందూ బీసీ మహాసభ జాతీయ ప్రధానకార్యదర్శి బండారి గంగాధర్ ఆధ్వర్యంలో పిల్లుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్నతో కలిసి సోమవారం వెన్నెల ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ శివాజీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ఆమె సూచించారు.అంతకు ముందు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ముఖ్య అతిథులను గంగాధర్ సంతోష దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్య క్రమంలో బత్తుల సిద్దేశ్వర్,వెంకటస్వామి, రేణుక, నందు, అంబేద్కర్ ఆజాద్ నరేందర్, ముక్తబాయి, తదితరులు పాల్గొన్నారు.



# అకాల కురిసిన వర్షానికి ఆగమైన రైతన్న.



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల వ్యాప్తంగా కురిసిన అకాల వర్షానికి రైతులు ఆగమైపోయారు.గాలి వాన బీభత్సానికి నిజాంపేట చెందిన రైతు పంజా శ్రీనివాస్ ఐదు ఎకరాల మామిడి తోటలో మామిడికాయలు నేల పాలయ్యాయి. సుమారు 5 లక్షలు నష్టం కలిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి మామిడి తోటను పరిశీలించారు. నీ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలత, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ తాసిల్దార్ గా నూతన

## బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్



తూప్రాన్ మండల నూతన టేక్మాల్ శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ విజయలక్ష్మి నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి డిఏఓగా బదిలీపై వెళ్లారు. అలాగే చిన్న శంకరంపేట్ డిప్యూటీ తాసిల్దార్ పనిచేసిన శ్రీనివాస్. ఆ స్థానంలో తూప్రాన్ డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్ బదిలీపై వెళ్లారు.తూప్రాన్ మండల సోమవారం నూతన ఎమ్మార్వో గాపదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ గతంలో తూప్రాన్ లో ఆర్ ఐ గా. చేగుంటలో. వెల్దుర్తిలో. కొల్చారంలో మెదక్ కలెక్టరేట్లో పలు మండలాల్లో గతంలో పనిచేశారు .

# రైతులతో ఇరిగేషన్ ఎస్ ఇ ని కలిసిన

## బి ఆర్ ఎస్ యువ నాయకులు చేపురి శేఖర్ గౌడ్



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి గ్రామంలో 3 వేల ఎకరాల పైచిలుకు ఉన్న వ్యవసాయ భూముల్లో సాగునీటి లభ్యత లేక భూగర్భ జలాలు ఇంకిపోయి మా గ్రామంలో యాసంగి సీజన్ వరి పంటలు మొత్తం ఎండిపోయింది మా గ్రామంలో ఉన్న చెరువులకు పైపుల ద్వారా నీళ్లు ఇచ్చి చెరువులు నింపుతామని అన్ని చెరువులకు కాల్వలు తీసింద్రు అక్కడక్కడ చిన్న చిన్న పెండింగ్ పనులు అసంపూర్తిగా అలాగే మిగిలి ఉండడం వల్ల మా గ్రామ చెరువులలో నీళ్లు నింపలేకపోయారు ఇట్టి విషయాన్ని మా గ్రామ రైతులందరం స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి తెలియచేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో మా గ్రామంలో ఉన్న కాల్వలను సందర్శించినపుడు ఇరిగేషన్ అధికారులు వారం రోజుల్లో పనులు మొదలుపెడతాం అని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకో నెల అయితే మళ్ళీ రైతులందరు పంటలు వేసుకుంటే పనిచేయడానికి ఇబ్బందిగా ఉంటుంది ఇప్పుడు ఆ పనులు పూర్తి చేయకుంటే వచ్చే యసంగి పంటలకు కూడా చెరువులు నింపలేము దయచేసి పెండింగ్ ఉన్న పనులను పూర్తి చేసి మా గ్రామంలో ఉన్న అన్ని చెరువులకు నీళ్లు ఇచ్చి మా గ్రామ రైతులను ఆదుకోవాలని ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డబోయిన మల్లయ్య రవి కొండల్ రెడ్డి సురేష్ దండు మల్లేశం రాములు కనకయ్య బాలస్వామి దుర్గయ్య కార్గిల్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్ ప్రారంభించిన ఎంఈఓ యాదగిరి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో సోమవారం సమ్మర్ క్యాంపులను. ఎంఈఓ యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులలో పాఠశాల స్థాయిలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపును ప్రతి విద్యార్థి అన్నారు ఈ క్యాంపు ఈ నెల 19 వరకు కొనసాగుతుందని ఈ క్యాంపులో కుట్లు అల్లికలు, యోగ,ఆటలు వంటివి సమంత ఉపాధ్యాయులతో నేర్పించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెడ్మాస్టర్ మహేందర్ ఉపాధ్యాయుడు వెంకటస్వామి సిఆర్పి రాజు క్రాఫ్ట్ టీచర్ రోజా ఐఈ ఆర్పి రాజయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# తూప్రాన్ తాసిల్దార్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్



తూప్రాన్ మండల నూతన టేక్మాల్ శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ విజయలక్ష్మి నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి డిఏఓగా బదిలీపై వెళ్లారు. అలాగే
చిన్న శంకరంపేట్ డిప్యూటీ తాసిల్దార్ పనిచేసిన శ్రీనివాస్. ఆ స్థానంలో తూప్రాన్ డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్ బదిలీపై వెళ్లారు. తూప్రాన్ మండల సోమవారం నూతన ఎమ్మార్వో గాపదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ గతంలో తూప్రాన్ లో ఆర్ ఐ గా. చేగుంటలో. వెల్దుర్తిలో. కొల్చారంలో మెదక్ కలెక్టరేట్లో పలు మండలాల్లో గతంలో పనిచేశారు .

# ఆదర్శ పాఠశాల ఇంటర్మీడియట్ లో ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ

మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ అందే గణేష్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ఎంపీసీ బైపిసి సిఇసి కోర్సులలో 40 సీట్లు కలవని దీనికి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులకు చివరి తేదీ మే 20 తేది వరకు ఉంటుందన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను మే 20 ఆరున నోటీస్ బోర్డులో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మే 27 నుండి 31 వరకు సర్టిఫికెట్లు ధ్రువీకరణ ప్రవేశ ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫార్మ్, ఉచిత నోట్ బుక్స్, అందించాను అన్నట్లు తెలిపారు. బాలికలకు హాస్టల్ సౌకర్యం ఉంటుందన్నారు. పూర్తి వివరాల కోసం 9542226129,9000997100 ఫోన్ నంబర్లను సంపాదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండల పరిధిలోని గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## దెబ్బతిన్న మామిడి నిమ్మ పంటలను పరిశీలించిన – ఏవో సతీష్,బిజెపి నాయకులు



కోహెడ మేజర్ న్యూస్:ఈదురు గాలులతో కూడిన అకాల వర్షానికి నేలకూలి నష్టపోయిన రైతు జెట్టి పర్శరాములు నిమ్మ తోటలోని నిమ్మ కాయలు,నిమ్మ చెట్లను ఏవో సతీష్ ,ఏఈఓ శ్రీధర్ రెడ్డి తో కలిసి సందర్శించి నష్ట పరిహారం ఇవ్వాలని కోరిన బీజేపీ నాయకులు. ఈ కార్యక్రమంలో రైతులు జెట్టి శ్రీనివాస్,జెట్టి పవన్,బీజేవైఎం మాజీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ కొండబత్తిని సతీష్, బీజేవైఎం మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి కర్ణాకర్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నరాల శ్రీకాంత్,బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు బండ సుమన్ పాల్గొన్నారు.

# దెబ్బతిన్న మామిడి ఇతర పంటలను జిల్లా ఉద్యానవన,పట్టు పరిశ్రమ అధికారి సువర్ణ

కోహెడ మేజర్ న్యూస్: మండలంలో నిన్న ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న మామిడి ఇతర పంటలను జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ అధికారి సువర్ణ,మండల ఉద్యానవన అధికారి బాలాజీ,మండల వ్యవసాయ అధికారి సతీష్,విస్తరణ అధికారులు, ఎంఆర్ఐ ఎల్లయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 447మంది రైతులకు సంబంధించిన 1274 ఎకరాల మామిడి కొంత భాగం వరి,మొక్కజొన్న నిమ్మ పంటలకు నష్టం జరిగినట్లుగా ప్రాథమిక అంచనా వేసి పై అధికారులకు పంపించారు. తదుపరి ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా క్షేత్ర స్థాయిలో నష్ట పోయినటువంటి రైతు వారిగా సర్వే చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతులు బందేల బాలకిషన్, బోయిని జయరాజు,జగన్ రెడ్డి,కర్ర రవి,సుం కరి సారయ్య,చెట్టి సుధాకర్,వేల్పుల వెంకటస్వామి,చెపురి శ్రీశైలం,కూర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక రైతు వేదికలో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు : వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక రైతువేదికలో సోమవారం రోజున ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమం చేయటం జరిగిందని వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 14 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందని వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడుతుందని తెలిపారు. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి ని కేటాయించడం జరుగుతుందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదు కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుందనితెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంబంధిచిన పథకాలు అయిన రైతు భరోసా రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదు. రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు రైతులు ఆధార్ భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్ కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఈ కార్యక్రమం లో ఎం ఏ ఓ ప్రవీణ్ కుమార్ ఏ ఈ ఓ లు మనోజ్ఞ సంతోష్ హరీష్ రైతులు మొ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులకు ఘనంగా సన్మానం



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులకు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఇటీవల కాలంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన మండల వ్యవసాయ అధికారి భోగేశ్వరరావు, కడవెరుగు వ్యవసాయ విస్తరణ అధికారి రేఖకు పూల మొక్కను ఇచ్చి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కత్తుల భాస్కర్ రెడ్డి, సిపిఐ డివిజనల్ నాయకులు జంగిలి యాదగిరి, పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత, గ్రామపంచాయతీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుడు గుండెపోటుతో వ్యక్తి మృతి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు ఇస్కన్ పేట యాదగౌడ్(55) సోమవారం గుండెపోటుతో చనిపోయారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదగౌడ్‌కు ఉదయం చాతిలోనొప్పి వచ్చింది. దీంతో వెంటనే 108లో రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలోనే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. గ్రామంలో అందరితో కలివిడిగా ఉండే యాదగౌడ్ మరణంతో విషాదం నెలకొంది.

# మిషన్ భగీరథ నీటి పరీక్ష..



రామాయంపేట మేజర్ న్యూస్ : జాంపేట మండల పరిధిలోని కాసింపూర్ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ల పై లోకల్ బోర్ వాటర్,ఫిల్టర్ వాటర్, యొక్క నీళ్ల పై మిషన్ భగీరథ ఎఈ బిక్షపతి ఆధ్వర్యంలో కొన్ని టెస్టులు నిర్వహించి టెస్ట్ ద్వారా ఏ వాటరు త్రాగడానికి అనువైనదో ఈ పరీక్ష ద్వారా తెలియపరచడం జరిగింది. ముఖ్యంగా మిషన్ భగీరథ వాటర్ ను ఒక గ్లాసులో తీసుకొని వాటిలో రెండు ఎలక్ట్రోడ్లను పెట్టడం వల్ల అట్టి బల్బు సాధారణంగా వెలిగింది అది ఏమిటంటే అట్టి నీటిలో మానవ శరీరానికి కావలసిన మినరల్స్ అన్ని కూడా సమపాలలో ఉన్నాయి. మరియు రెండవ పరీక్ష మన యొక్క బోర్ వాటర్ ను ఒక గ్లాసులో తీసుకొని ఎలక్ట్రోడ్ ద్వారా పరిశీలించడం జరిగింది ఇలా చేసినప్పుడు బల్బు చాలా బలంగా వెలిగింది ఎందుకనగా అట్టి నీటిలో మానవ శరీరానికి కావలసిన ఖనిజాల అవనాలని కూడా ఎక్కువ మోతాదులో ఉన్నాయి అవి కూడా మానవ శరీరానికి మంచిది కాదు. మరియు మూడవ పరీక్ష ఫిల్టర్ ద్వారా వాటర్ ను తీసుకొని ఒక గ్లాసులో ఉంచి ఎలక్ట్రోల ద్వారా పరిశీలించడం జరిగింది అలా పరిశీలించగా ఆ బల్బు ఏ మాత్రం వెలగలేదు ఎందుకనగా అట్టి నీటిలో ఎటువంటి ఖనిజాల అవనాలు లేవు అదే నీటిలో ఓఆర్ఎస్ పాకెట్ను కలిపి మరిది టెస్ట్ చేసినచో బల్బు బలంగా వెలిగింది అంటే అట్టి నీటికి మనం ప్రతిసారి ఓఆర్ఎస్ కలుపుకొని తాగవలెను కావున దయచేసి ప్రజలందరూ కూడా గమనించి మన మిషన్ భగీరథ వాటర్ ను తాగి నీ యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, మిషన్ భగీరథ హెల్పర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు అనే బ్యాలెట్ తో దెబ్బ కొట్టాలే : తెలంగాణ సంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ వెన్నెల

**- నర్సాపూర్ గడ్డ నుండే యుద్ధం మొదలు పెడదామని పిలుపు**

**- గంగాధర్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న వెన్నెల**

నర్సాపూర్ శివంపేట సూర్య మెజర్ న్యూస్ : దేశానికి పోరాడి స్వాతంత్రం తెచ్చుకున్నామని, అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం ఓటు అనే బ్యాలెట్ తో దెబ్బ కొట్టాలని తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ గద్దర్ వెన్నెల అన్నారు. హిందూ మహాసభ జాతీయ ప్రధానకార్యదర్శి బండారి గంగాధర్ పేరిట అల్లీపూర్ పుల్లేర రమేష్ రూపొందించిన పాటల సీడీని బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్నతో కలిసి ఆమె సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ వెన్నెల మాట్లాడుతూ వెనకబడిన వర్గాల నుండే ఎమ్మెల్యేలు,ఎంపీలుగా ఎదిగిన నాడే సమాజం మారుతుందని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకేనేందుకు బహుజనులంతా ఏకం కావాలని, రాజ్యాధికారాన్ని సాధించడం కోసం నర్సాపూర్ గడ్డ నుండే యుద్ధం మొదలు పెడదామని ఆమె సూచించారు.పీడిత ప్రజల హక్కుల కోసం పాటఅయి,ప్రజల గొంతుకై,తన దేహంలో తూటాలు దించిన గాని అదే ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాడిన గద్దరన్నా సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గద్దరన్న సిద్ధాంతాలు ఉన్న బండారి గంగన్న జన్మదిన వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు.పేద ప్రజల కోసం సేవా కార్యక్రమాలను



చేపడుతున్న గంగాధర్ సంతోష దంపతులను అభినందిస్తున్నట్లు ఆమె అన్నారు. అంతకు ముందు బహుజన యుద్ధనౌక, గాయకులు ఏపూరి సోమన్న పాడిన పాటలు సభికులను ఉత్తేజ పరిచాయి.ఈకార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి,ముక్తబాయి, మాల హక్కుల సాధన సమితి అధ్యక్షులు బొమ్మల మైసయ్య,నరేందర్, సిద్దేశ్వర్,హెడ్ కానిస్టేబుల్ జనుముల నెల్లూరు, బండారి నగేష్, పిల్లి ఏసాములు, కుమ్మరి నాగరాజు, డాక్టర్ సంద్ర సుదర్శన్, ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన అధికారులు

మిరుదొడ్డి , మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఈ నెల 4 న కురిసిన భారీ వడగండ్ల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులను సిద్దిపేట ఆర్ డి ఓ సదానందం , తహశీల్దార్ ఉదయ శ్రీ, మండల వ్యవసాయ శాఖ అధికారి మల్లేశం నష్టపోయిన రైతుల పంట పొలాల వద్దకు వెళ్లి వారి బాధలను తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ జరిగిన నష్టాన్ని అధికారులకు చెప్పుతూ కన్నీరు పెట్టారు. ప్రభుత్వం ఒక ఎకరాకు 30,000 రూపాయల నష్టపరిహారన్నీ వెంటనే అందించే దిశగా నివేదికలు ప్రభుత్వానికి అందజేయాలని కోరారు.



# తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## -ఎమ్మెల్యే గా ఉండి రైతులను పట్టించుకోడా

***-సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ***

సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులు ఎవ్వరు అధైర్య పడద్దని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. సోమవారం రూరల్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో అకాల వర్షానికి ఐకెపి సెంటర్లో తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మంత్రిగా ఉన్న సమయంలోనే రైతులను పట్టించుకోలేదని, వాళ్ళ హయాంలో పంట నష్టం జరిగినప్పుడు ఎకరాకు పదివేల చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామని రైతులకు కల్లబొల్లి మాటలు చెప్పి, మోసగించాడని అన్నారు. అప్పట్లో పంట నష్టం జరిగిందని రైతులు బాధపడుతుంటే, వందల మందిని వెంటేసుకొని మిగిలిన పంటను సైతం ఆయనే స్వయంగా నాశనం చేశాడని గుర్తు చేశారు. ఎప్పటికైనా రైతులను ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇప్పటికే సిద్దిపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాల నుండి పంట నష్టం రిపోర్టును తెప్పించుకొని, పంటల వారీగా జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ తో పాటు, అగ్రికల్చర్, ఇతర అధికారులకు నివేదించినట్లు తెలిపారు. ఇప్పటికైనా సిద్దిపేట



ఎమ్మెల్యే హరీష్ రావు ఫోటోలకు ఫోజులు ఇచ్చుడు మానుకొని, రైతులను ఆదుకునేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీసీసీ కార్యదర్శి గంప మహేందర్ రావు, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి, రాష్ట్ర మైనారిటీ నాయకులు కలిముద్దీన్,డీసీసీ అధికార ప్రతినిధి బుచ్చి రెడ్డి, పూజలగోపిక్రిష్ణ, రాజమహమ్మద్, వాహబ్, రషద్, శ్రీకాంత్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ బ్లాక్ స్థాయి రైతుల సలహాదారుల సాంకేతిక బృందం సమావేశం

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ) మరియు ఆత్మ బ్లాక్ స్థాయి రైతు సలహాదారుల సాంకేతిక బృందం సమావేశం మండల కేంద్రమైన రాయికోడ్ మండల కేంద్రం లోని రైతు వేదిక లో ఆత్మ మెంబర్లకు మరియు రైతులకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఫార్మర్ రిజిస్ట్రీ ఫార్మర్ రిజిస్ట్రీ ప్రాజెక్టులో భాగంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుంది ఆధార్ కార్డుకు లింక్ అయి ఉన్న పట్టా పాసుపుస్తకాల ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయబడుతుంది 11 నంబర్లు గల గుర్తింపు కార్డులో రైతుల పేరు,గ్రామం,ఫోన్ నంబరు,ఆధార్ నంబరు, పట్టాపాసు పుస్తకం నమవారు,భూమి రకం,సర్వే నంబరు మరియు పంట వివరాలు నమోదు చేయబడును ఈ కార్డుల ద్వారా కేంద్ర పథకాలైన పీఎం కిసాన్,ఫసల్ భీమా మరియు సాయిల్ హెల్త్ కార్డుల జారీకి ఉపయోగపడుతుంది. ఇట్టి ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా మే 5 నుండి జూన్ 5 వ తారీఖు వరకు నిర్వహించబడును సోమవారం నాడు

రాయికోడ్ డివిజన్ లో ఆత్మ చైర్మన్ మరియు ఏడిఏ లాంఛనంగా ప్రారంభించారు గ్రామాల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉంటారు,కావున ప్రతి ఒక్క రైతు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము

బ్లాక్ స్థాయి సాంకేతిక బృందం సమావేశం ఆత్మ ద్వారా కేంద్ర మరియు



రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం తో చేపట్టే పలు కార్యక్రమాల గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది వ్యవసాయ మరియు అనుబంధ శాఖల యొక్క నూతన సాంకేతిక ఒరవడులను రైతులకు ఎప్పటికప్పుడు చెరవేయాలని మెంబర్లకు దిశానిర్ధేశం చేయడం జరిగిందిఆత్మ యొక్క లక్ష్యంలు ,ఉద్దేశములు మరియు ఆత్మ ద్వారా చేపట్టే పలు కార్యక్రమాల గురించి క్లుప్తంగా శిక్షణ ఇవ్వడం జరిగింది పత్తి పంట యాజమాన్య పద్ధతులు,ఎరువుల యాజమాన్యం మరియు పురుగు మందుల వినియోగం పై రాయికోడ్ మండల వ్యవసాయ అధికారి సారిక శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు ,ఆత్మ కమిటీ మెంబర్లు,సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ , రాయికోడ్, మునిపల్లి మరియు వట్పల్లి మండలాల వ్యవసాయ అధికారులు,డివిజన్ వ్యవసాయ విస్తరణ అధికారులు,ఆత్మ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# అక్రమ పాకిస్తాన్ పౌరులపై చర్యలకు డిమాండ్ : డిప్యూటీ తహసీల్దార్‌కు బీజేపీ వినతిపత్రం




సంగారెడ్డి మేజర్ న్యూస్.....సంగారెడ్డి పట్టణంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను తక్షణమే గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు దోమల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 22న కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో జరిగిన క్రూరమైన ఉగ్రవాద దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర ఆవేదనకు దారితీసిందని అన్నారు. ఈ దాడి పాకిస్తాన్ %×ూ×%, ఇంటెలిజెన్స్ ఏజెన్సీ, అక్కడి సైన్యం సూచనలతో ప్రణాళికాబద్ధంగా నిర్వహించబడినట్లు సమాచారం ఉందన్నారు.భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై కఠిన చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఫారినర్స్ యాక్ట్ 1946 సెక్షన్ 3(1) ప్రకారం, పాకిస్తానీ పౌరుల వీసాలను నిలిపివేయాలని కేంద్రం నిర్ణయించిన నేపథ్యంలో, చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని, గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న లేదా వీసాలు సస్పెండ్ అయిన పాకిస్తానీ జాతీయుల వివరాలను వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు.ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత సున్నితమైన అంశంగా పేర్కొంటూ, ఈ ప్రక్రియను ఆలస్యం చేయకుండా వేగంగా చేపట్టాలని పట్టణ శాఖ తరపున విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక పరిపాలన శాఖ స్పందించి తగిన చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు ద్వారకా రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు శివంగుల నాగరాజ్, బాల మురళీధర్, పట్టణ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, శివ, గోవింద్ బాబా చారి, తులసి ప్రకాష్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు లింగమూర్తి, నాయకులు రాము, హర్షవర్ధన్ రెడ్డి, యువమోర్చా నాయకులు లవన్ కుమార్, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ఎఫ్ చెక్కులు అందజేత



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సింగీతం గ్రామం యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పలువురు లబ్దిదారులకు సీఎం సహాయనిది చెక్కులను సోమవారం నాడు లబ్ధిదారులకు అందజేసిన రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ సింగీతం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్,రాయికోడ్ శ్రీ వీరబద్రేశ్వర టెంపుల్ మెంబర్ వీరేశం,మాజీ పి ఏ సి ఎస్ సొసైటీ చైర్మన్ బాలయ్య,సీనియర్ నాయకులు రాజు కురుమ,మొహమ్మద్ రఫిక్ మియా,మొగులయ్య,సోషల్ మీడియా మోహన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ రహదారిపై చెట్ల కొమ్మలను

## తొలగించిన పోలీసు అధికారులు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : ఆదివారం సాయంత్రం మరియు రాత్రి వరకు భారీ గాలులు కురిసిన వర్షానికి కుకునూరుపల్లి పరిధిలో రాజీవ రహదారిపై చెట్లు కూలిపోయి కొన్ని ప్రదేశాలలో రోడ్డుపై అడుగ పడి ఉన్నాయి.వెంటనే సమాచారం తెలుసుకొని హుటాహుటిన తొగుట సీఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి చెట్లు విరిగిన సంఘటన స్థలాలకు వెళ్లి జెసిబి ట్రాక్టర్ల సహాయంతో చెట్లను కొమ్మలను రోడ్డుపై నుండి తొలగించి ట్రాఫిక్ ను పునరుద్ధరించడం జరిగింది.

# ఈ నెల 20 వరకు రెవెన్యూ సదస్సులు : జిల్లా కలెక్టర్...మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 2025 అమలులో భాగంగా జిల్లాలోని అక్కన్నపేట మండలం పైలేట్ ప్రాజెక్టుగా తీసుకుని మండలాల్లోని 37 గ్రామాలలో రెవిన్యూ సదస్సులు 05 మే నుండి 20 మే వరకు నిర్వహణలో భాగంగా సోమవారం అక్కన్నపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవిన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతులు పట్టేదారులు భూ సమస్యలు ఎదుర్కొన్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి 14 ఏప్రిల్ 2025 న ఈ భూ భారతి చట్టం అమలులోకి తెచ్చిందన్నారు. మొదటి దశలో రాష్ట్రం మొత్తం భూ భారతి చట్టం గురించి పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాలు తీసుకున్నారని, రెండవ దశ లో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఒక్కో మండలాన్ని ఎంపిక చేసుకోవాలని ఆదేశాల మేరకు మన జిల్లాలో అక్కన్నపేట మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ చట్టంలో సాదా బైనామా, RSR లో విస్తీర్ణం ఎక్కువ తక్కువ, మ్యుటేషన్, సీలింగ్, ఈనామ్, రికార్డు సవరణ, కవులు దారుల సమస్యలు ఇలాంటి ఇతరత్రా సమస్యలన్నిటికీ పరిష్కారం ఈ చట్టంలో ఉంది. కబ్జాకు గురి అయిన ప్రభుత్వ స్థలాలు, భూ సర్వే నంబర్లు ఒకరు నుండి ఇంకొకరి పేరుమీద రావడం ఇలా అక్కన్నపేట మండల, వివిధ గ్రామాల్లో సమస్యలు వివరంగా రైతులు తెలిపారు. అన్ని సమస్యలకు అర్జీలు తీసుకున్నట్లూ అక్కన్నపేట, చౌటపల్లి, బుడిగపల్లి మూడు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 3 టీమ్ లు రోజు 3 గ్రామాలు 05 మే నుండి 20 మే వరకు అక్కన్నపెట మండలం లోనీ అన్ని గ్రామాల్లో నిర్వహించిన తర్వాత రోజువారీగా తీసుకున్న అప్లికేషన్లు సాయంత్రానికి డేటా ఎంట్రీ చేసి భూమాత పోర్టల్ పెట్టడం జరుగుతుందన్నారు. సమస్యను బట్టి భూభారతి చట్టంలో ఉన్న విధంగా ఇరు వర్గాలకు నోటీసులు ఇచ్చి హియరింగ్ కండక్ట్ చేసి అఫిడవిట్ లో డాక్యుమెంట్ ఎంక్వైరీ చేసి వారం రోజులో సమస్య పరిష్కారం తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అవుతుందన్నారు. మండలలోని భూ సమస్య గల ప్రజలు మీ మీ గ్రామాల్లో నిర్వహిస్తున్నపుడు అర్జీ పెట్టుకుంటే చట్టం ప్రకారం ఎంక్వయిరీ చేసి నెల రోజుల్లో కూడా సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. భూ సమస్యలు ఇతరత్రా వివాదాలు పరిష్కరిస్తే గ్రామ స్థాయికి రెవెన్యూ పరిపాలన వెళ్తే తప్పకుండా ప్రజలకి మనం చేరువ అవుతామని వారి సమస్యలు వారి దగ్గరే అడిగి తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించే ప్రయత్నం అలాగే భూ భారతి చట్టం లో అన్ని సమస్యలు కూడా జిల్లా స్థాయిలో నే శాశ్వత పరిష్కారం అవుతాయని తెలిపారు. రెవెన్యూ యంత్రాంగం ఉదయం నుండి సాయంత్రం దాకా ఇక్కడే ఉంటారు గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని తెలిపారు. రెవెన్యూ కాకుండా అనేక సంక్షేమ పథకాలు సన్న బియ్యం పంపిణీ, మహాలక్ష్మి, గృహలక్ష్మి, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల కరెంట్ ఉచితం, 500 గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం, రాజీవ్ ఆరోగ్య శ్రీ ఇలా అన్ని పథకాలు సంక్షేమం మరియు అభివృద్ధి కలగలిపి మేలు చేసేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం అర్జీలు స్వీకరిస్తున్న వివిధ స్టాళ్లను పరిశీలించి ప్రతి అప్లికేషన్ ను క్షుణ్ణంగా పరీక్షించి అందరి అర్జీలు స్వీకరించాలని తెలిపారు. ఈ సదస్సులో ఆర్డీవో రామ్మూర్తి, తాసిల్దార్ అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుంటల విధ్వంసంపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువ సంఘం డిమాండ్

# జేసీ చంద్రశేఖర్‌ను కలిసిన జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్



సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.....సంగారెడ్డి జిల్లా కంది మండలం, ఏర్దనూర్ గ్రామంలోని కమ్మరోని కుంట, తూముకుంట, గుట్టమీద కుంటలను క్రషర్ యజమానులు ధ్వంసం చేసిన ఘటనపై తగిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్ జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్ ని సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన, ప్రాధాన్యమైన నీటి వనరులైన కుంటలను ధ్వంసం చేయడం గ్రామస్తులకు తీవ్రమైన నష్టాన్ని కలిగించిందని తెలిపారు. క్రషర్ యజమానులపై వెంటనే కఠిన చర్యలు తీసుకుని ధ్వంసమైన కుంటలను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుండి గ్రామ పురవీధులగుండా కవాతు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్పీఎఫ్ సీఐ విజయ్కుమార్ వర్మ, జితేంద్ర నంద్వార్, రామచంద్ర అసిస్టెంట్ కమాండెంట్, ఏఎస్ఐ విఠల్లు మాట్లాడుతూ ప్రజలు శాంతిభద్రతలకు సహరించాలని, నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించేందుకు కవాతు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# మాదారం గ్రామంలో అక్రమ కంకర క్రషర్‌పై గ్రామస్తుల ఫిర్యాదు

## అనుమతి లేకుండా ఏర్పాటు -కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు



సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్....జిన్నారం మండలం మాదారం మున్సిపాలిటీ పరిధిలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన కంకర క్రషర్‌ను తక్షణమే నిలిపివేసి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ గారిని కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావిజ్ఞప్తుల దినంలో గ్రామస్తులు కలిసి ఫిర్యాదు చేశారు. గత రెండు నెలలుగా సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దీంతో కాలుష్యం, శబ్దదూషణం, ప్రమాదాలకు ప్రజలు గురవుతున్నారన్నారు. ఈ అక్రమ క్రషర్ మిషన్ కారణంగా స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇది పూర్తిగా అనుమతి లేకుండా నడుస్తున్నదని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్న ఈ యంత్రాన్ని వెంటనే తొలగించాలని, స్థానికుల ఆరోగ్యం, భద్రత దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. గ్రామస్థుల విజ్ఞప్తిని గమనించిన అదనపు కలెక్టర్ స్పందన ఇవ్వగా, సంబంధిత శాఖలతో విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు సమాచారం.

# కారు-బైకు ఢీకొని ఒకరి మృతి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : కారు-బైకు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందిన సంఘటన పెద్దశంకరంపేట శివారులో చోటుచేసుకుంది. అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి, ట్రైనీ ఎస్ఐ. అరవింద్ తెలిపిన వివరాల ప్రకారం, పెద్దశంకరంపేట వైపు నుండి మల్కాపూర్ వైపు బైక్పై వెల్తున్న భీమన్నపల్లి మురళీక్రిష్ణ (32), అంజన్నగారి హరీష్లను రేగోడ్ వైపు నుండి పేట వైపు వస్తున్న మారుతి స్విఫ్ట్ కారు ఢీకొట్టడంతో మురళీ క్రిష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. హరీష్కు తీవ్ర గాయాలు కావడంతో సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. కాగా మురళీక్రిష్ణకు తల్లి భగీర్త, భార్య అంకిత, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# డిగ్రీ అడ్మిషన్లకు..దోస్త్ ఆహ్వానం

- రిజిస్ట్రేషన్ల ప్రక్రియ గురు
- మూడు విడుదల్లో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు
- నెల 10 నుండి వెబ్ ఆప్షన్లకు అవకాశం
- జూన్ 30 నుండి క్లాసులు ప్రారంభం




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి "దోస్త్" నోటిఫికేషన్ ఆహ్వానంపలుకుతోంది. 2025- 26 విద్యాసంవత్సరానికి గాను డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి ఇంటర్మీడియట్ బోర్డు తలుపులు తెరుస్తూ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభించడంతో ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్ల కోలాహలం పెరుగనుంది. శనివారం ప్రారంభమైన తొలిదశ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈనెల 21 వరకు కొనసాగనుండగా రూ. 200లు చెల్లించి దోస్త్ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఉన్నత విద్యా మండలి అవకాశం కల్పించింది. డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా ఈనెల 10 నుంచి 20 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం ఇచ్చారు. మూడు విడతల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగనుండగా ఇందుకోసం డిగ్రీ కళాశాలలో వెబ్ ఆప్షన్ల ద్వారా పకడ్బందీ ఏర్పాట్లు గావించారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు డిగ్రీ కోర్సు ల్లో ప్రవేశానికి 'దోస్త్' నోటిఫికేషన్ ఆహ్వానం పలుకు తో ది. 2025-26 విద్యాసంవత్సారానికి గాను డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి ఇంటర్మీడియట్ బోర్డు తలుపులు తెరుస్తూ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభించడంతో ప్ర భుత్వ కళాశాలల్లో అడ్మిషన్ల కోలాహలం పెరుగనుంది. శనివారం ప్రారంభమైన తొలిదశ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈనెల 21 వరకు కొనసాగనుండగా రూ. 200లు చెల్లిం చి దోస్త్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఉన్నత విద్యా మండలి అవకాశం కల్పించింది. డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రి యలో భాగంగా ఈనెల 10 నుంచి 20వరకు వెన్ఆప్షన్ లకు అవకాశంఇచ్చారు. మూడు విడతల్లో రిజిస్రషీన్ల ప్రక్రియ కొనసాగనుండగా ఇందుకోసం డిగ్రీకళాశాల లో వెబ్ ఆప్షన్ ల ద్వారా పకడ్బందీ ఏర్పాట్లు గావించారు. మెదక్ జిల్లాలో 20 డిగ్రీ కళాశాలలు డిగ్రీ ప్రవేశాల ప్రక్రియలో భాగంగా ఆన్లైన్ డిగ్రీ కళాశాల ద్వారా డిగ్రీ మొదటి సంవత్సరానికి సీట్ల బర్తీ, కసరత్తు కొనసాగనుంది. అడ్మిషన్లు కోరే విద్యార్థులు దోస్త్ వెబ్సైట్, మీసేవ, టియాప్ ద్వారా రిజిస్రషీన్లకు అవకాశం కల్పించారు. దోస్త్ పరిధిలో డిగ్రీ కళాశాలల్లోజిల్లా వ్యాప్తంగా మూడు వేల వరకు సీట్లు పొందేందుకు అవకాశం కల్పించారు. ఆన్లైన్ ద్వారా ఇంటివద్ద నుండే దరఖాస్తులు రాష్ట్రంలోని ఏకాలేజీకైన ఇంటి వద్దనుండే డిగ్రీ మొద టి సంవత్సరం కోర్సులకు ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకునేందుకు దరఖాస్తు ద్వారా దోస్త్ ప్రక్రియద్వారా వీలు కల్పిస్తున్నారు. హెచ్ఐటిటిపిఎస్ & డిఓఎస్ టి. సిజిజి.జివోవి. ఇన్ వెబ్సైట్ కు లాగిన్ అయితే రిజిష్ట షన్ ప్రక్రియ తేలికగా ఉంటుందని కళాశాల అధ్యాపకు లు పేర్కొంటున్నారు. దరఖాస్తు ఫీజు చెల్లించిన తర్వా త పిన్ వస్తుందని ఇది అడ్మిషన్ పొం ్దే వరకు జాగ్రత గా ఉంచుకోవాలని అధికారులు చెపుతున్నారు. విద్యార్ధి మొబైల్ నెంబరు ఆధార్ లింక్ అయి ఉంటే మొబైల్కు ఓటిపి వస్తుందని తద్వారా దోస్త్ వెబ్కు లాగిన్ కావ చ్చని, దోస్తే మొబైల్ యాప్ కూడ అందుబాటులో ఉం టుందని, ఏమార్గంలోనైనా డిగ్రీ కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చని ఉన్నత విద్యా మండలి అధికారులు పేర్కొంటున్నారు.

**ప్రవేశాలు ఇలా..** డిగ్రీలో మూడు విడుతల ద్వారా ప్రవేశాలకు దోస్త్ ద్వారా అవకాశాలు కల్పించగా మొదటి దశలో భాగం గా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా ఈనెల 21 వర కు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లకు ఈనెల 10 నుండి 22 వరకు గడువు విధించగా తొలిదశ సీట్ల కేటా యింపు ఈనెల 29న నిర్వహిస్తారు. సెల్ఫ్ రిపోర్టింగ్ ప్రక్రియ ఈనెల 30 నుండి వ చ్చే నెల 9వ తేదీ వరకు కొనసాగనుంది. రెండో దశ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈనెల 30 నుండి న్ 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ ల ద్వారా కొన సాగనుండగా సీట్ల కేటాయింపు జూన్ 13వరకు అవ కాశం కల్పించారు. సెల్ఫ్ రిపోర్టింగ్ ప్రక్రియ జూన్ 13 నుండి 18 వరకు కొనసాగనుంది. మూడో దశ రిజిస్ట్రే షన్ ప్రక్రియ జూన్ 13 నుండి 19 వరకు కొనసాగనుం ది. సీట్ల కేటాయింపు జూన్ 23 వరకు ఉండగా సెల్ఫ్ రిపోర్టింగ్ ప్రక్రియ జూన్ 23 నుండి 28 వరకు గడువు విధించారు. మూడు విడుతల్లో సీట్లు పొందిన వారు కాలేజీలో జూన్ 24 నుండి జూన్ 28వ తేదీవరకు రిపో ర్టుచేయాల్సి ఉంటుంది. డిగ్రీ ప్రవేశం తర్వాత మొదటి సెమిస్టర్ క్లాసులు జూన్ 30 నుండి ప్రారంభం కానున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వ నాయకులు

**దళిత బందుకు దళితుల నుండి మూడు నుంచి నాలుగు లక్షలు వసులు..**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీసుకొని ఇచ్చిన చరిత్ర బి ఆర్ ఎస్ పార్టీది**

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు లక్ష రూపాయలు వసూలు చేసిన చరిత్ర**

**ధరణితో పేదల భూములు కొల్లగొట్టి సెటిల్మెంట్ చేసుకుని కోట్లకు పడగెత్తింది బి ఆర్ ఎస్ నాయకులు**

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీసు వారికి వసూళ్ల టార్గెట్ పెట్టి వారిని ఒత్తిడికి గురిచేసింది**

**వారు సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని చనిపోయేలా చేసింది నిజం కాదా**

**కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయి**

**అవినీతికి కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ పార్టీ కాదా కొత్త ప్రభాకర్ రెడ్డి**

**అర్హులందరికీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని తెలిపారు**

**సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ**

**: దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ ,జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్**

దుబ్బాక మేజర్ న్యూస్: అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ ఆదివారం రోజున కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పైన చేసిన విమర్శలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దళితులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని దళితులకు దళిత బంధు ఇవ్వడానికి ఒక్కొక్కరి నుండి మూడు నుంచి నాలుగు లక్షలు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వసూలు చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని తెలిపారు.




డబుల్ బెడ్ రూమ్ లో ఇల్లు ఇస్తామని స్థానిక నాయకులు ఒక్కొక్కరి దగ్గర లక్ష రూపాయలు వసూలు చేసిన చరిత్ర మీ నాయకులదని తెలిపారు. ధరణి తీసుకువచ్చి పేదల భూములు కొల్లగొట్టి సెటిల్మెంట్ చేసి కోట్లకు పడగెత్తింది బిఆర్ఎస్ నాయకులని తెలిపారు. పోలీసు వారికి వసూళ్ల టార్గెట్ పెట్టి వారిని ఒత్తిడికి గురిచేసి వారు సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని చనిపోయింది మీ ప్రభుత్వంలో అని మర్చిపోయారా కొత్త ప్రభాకర్ రెడ్డి అని ప్రశ్నించారు. అవినీతి అంటేనే కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ పార్టీ కదా కొత్త ప్రభాకర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు దుబ్బాక నియోజకవర్గం లో మొదటి దశలోనే ఉన్నాయని దానికి మీరు కాంగ్రెస్ పార్టీ నాయకులపై బురద చల్లడం దొంగే దొంగ అన్నట్లు కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యవహారం ఉందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లాలు ఇస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమ పాలన చేస్తుందని తెలిపారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బ్యాగరీ నవీన్, సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం బోయిన పరశురాములు పాల్గొన్నారు.

# కొల్చారం మండల ఎమ్మార్వో గా శ్రీనివాస్ చారి



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ చారి మెదక్ కలెక్టరేట్ లో విధులు నిర్వహించి కొల్చారం మండల ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించారు ఇంతవరకు కొల్చారం మండల ఎమ్మార్వో గా విధులు నిర్వహించిన గఫార్ మియా మెదక్ కలెక్టరేట్ కు బదిలీ అయ్యారు కొల్చారం మండలంలో బాధ్యతలు తీసుకున్న శ్రీనివాస్ చారి మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉంటే తనను నేరుగా కలిసి సమస్య లు తెలిపి పరిష్కరించుకోవాలి అని తెలిపారు.

# దుర్వాసనతో శవాలను గుర్తించిన స్థానిక ప్రజలు - పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య



కొండాపూర్ మేజర్ న్యూస్ : తండ్రి తన ఇద్దరు పిల్లల్ని చంపి తాను ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొండాపూర్ పోలీస్ స్టేషన్ సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో సాయి నగర్ కాలనీలో చోటుచేసుకుంది.కొండాపూర్ సీఐ వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. బాయికాడి సుభాష్ (45) తమ సొంత ఊరు గారకుర్తి గ్రామమైనప్పటికీ..సాయి నగర్ కాలనీలో నివాసం ఉంటూ సదాశివపేట్ మండలంలోని ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ల్యాబ్ టెక్నీషియన్గా పనిచే స్తున్నాడు.అతడికి భార్య మంజుల వారికి కొడుకు మరియన్ (13), కూతురు ఆరాధ్య(9) జీవనం సాగిస్తుండగా.. భార్య భర్తలు తరచూ గొడవ పడుతూ ఉండేవారు.భార్యా పై అనుమానంతో భర్త ఇంటి ఆవరణంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయదు. తన భార్య అక్రమ సంబంధం వేరే వారితో ఏర్పరచుకోవడంతో వారి ఇద్దరి మధ్య కలహాలు ఏర్పడి మంజుల ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఇంటి నుంచి మంజుల వెళ్లిపోవడంతో సుభాష్ మనస్థాపానికి గురి అయ్యి పిల్లలు తనకు పుట్టలేదని భావించి మొదటగా తన ఇద్దరు పిల్లలను "బండరాయితో" కొట్టి చంపి తాను ఉరి వేసుకుని చనిపోయాడు. ఒక్కసారిగా ఆ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. దుర్వాసనతో పసిగట్టిన స్థానికులు 100కాల్ చేసి సమాచారం అందించారు. మృతుడు సుభాష్ సూసైడ్ నోట్ రాసి చనిపోవడంతో సూసైడ్ నోట్ ను సేకరించిన పోలీసులు కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేపట్టారు

# చిన్నశంకరంపేట మోడల్ కళాశాల లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

## -ప్రిన్సిపాల్ వాణి కుమారి

చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ : చిన్న శంకరంపేట మండలం కేంద్రం లో గల తెలంగాణ మోడల్ స్కూల్ మరియు కళాశాల లో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మీడియట్ లో ప్రవేశం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ప్రిన్సిపాల్ వాణికుమారి సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి ప్రారంభ తేదీ మే నెల 5 నుండి 20 తేదీ వరకుచివరి తేదీ గా నిర్ణయించామని పేర్కొన్నారు. తమ మోడల్ కళాశాల లో ఆంగ్ల మాధ్యమం బోధన లో ఎంపీసీ , బైపీసీ, సి ఈ సి, ఎం ఈ సి కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు ప్రతి గ్రూపులో 40 సీట్ల వరకు పరిమితంగా ఉంటాయని తెలిపారు దరఖాస్తు చేసుకొనేందుకు ఎలాంటి రు-సుము చెల్లించాల్సిన అవసరం లేదని ఉచితం గా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు కావున మండల పరిధిలోనివిద్యార్థి ని విద్యార్థులు తెలంగాణ మోడల్ స్కూల్అడ్మిషన్ నోటిఫికేషన్ 2005-2026 ప్రత్యేక ఆన్లైన్ వైబ్ సైట్ యు ఆర్ ఎల్ అడ్రస్ ద్వారా దరఖాస్తు చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ వాణికుమారి కోరారు

# అవినీతికి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ

**- గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**

**- ఇందిరమ్మ ఇళ్లకు సవా లక్ష ఆంక్షలు ఎందుకు**

**- ఇందిరమ్మ ఇండ్లకు పిల్లర్లు ఉండవా**

**- కాంగ్రెస్ నాయకులకు ఇందిరమ్మ ఇండ్లు సెలక్షన్ చేయడం చాలా దారుణం**

**- గ్రామాలలో అర్హులైన వారికి కాకుండా ఉన్నవారికి ఇస్తే ఊరుకునేది లేదు**

**- పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలం**

**- కూలీ నాలి చేసుకునే ప్రజలు పొట్ట నింపుకోలేని పరిస్థితి**

గజ్వేల్, మేజర్ న్యూస్ : ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకునే పేద వారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని వాగ్దానాలు చేసి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఉత్తరప్రగాలుబాలు పలికి ఇప్పుడు 60 గజాలు లోపే కట్టుకోవాలని ఇందిరమ్మ ఇండ్లకు పిల్లర్లు ఉండవని సవా లక్ష ఆంక్షలు పెట్టి పేద ప్రజలను మోసం చేస్తూ కాలం గడుపుతున్నారని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేవలం కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పడం సిగ్గుచేటు వారు మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. సెలక్షన్ చేసిన ఇండ్లు కేవలం కాంగ్రెస్ పార్టీ తాబేదారులకు మాత్రమేనా పేద ప్రజలకు కాదా అని ప్రశ్నించారు. ధనవంతులైనటువంటి కాంగ్రెస్ నాయకులకు ఇందిరమ్మ ఇండ్లు సెలక్షన్ చేయడం చాలా దారుణం అన్నారు. గ్రామాలలో ఉన్న నిజమైన అర్హులకు కాకుండా కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే చూస్తూ ఊరుకునేది లేదని పేద ప్రజలతో కలిసి కాంగ్రెస్ నాయకులకు గ్రామాలలో బుద్ధి చెప్తామని తెలిపారు. అకాల వర్షాలతో వడ్లు నీళ్లలో కొట్టుకపోయిన ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు అన్నారు. కనీసం రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. దళారులు రైతుల యొక్క రక్తాన్ని తాగుతున్నారని తక్కువ ధరలకు కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెళ్లి చేసుకున్న ప్రతి ఆడబిడ్డకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వికలాంగులకు 6016 పెన్షన్, వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు 4000 పెన్షన్ అమలు చేయక కాలయాపన చేస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి దగ్గర నుండి మొదలుకుంటే మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, నియోజకవర్గ ఇన్చార్జిలు, కాంగ్రెస్ చోటామోటా



నాయకులు మొత్తం కలిసి ఇల్లు ఉ ండగానే దీపం చక్కదిద్దుకోవాలని ఉద్దేశంతో ఎక్కడికక్కడ అవినీతిలకు పాల్పడుతూ అక్రమాలు చేస్తూ అధికారులతో వసూలు చేయిస్తూ కాంగ్రెస్ నాయకులు అక్రమంగా దోచుకుంటున్నారని ప్రతాప్ రెడ్డి అన్నారు. అవినీతికి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. ప్రజల నోటా విన్న ఎవరిని కదిలించిన కాంగ్రెస్ చేస్తున్న అవినీతి అక్రమాల కోసమే మాట్లాడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వలన కూలీ నాలి చేసుకునే ప్రజలు పొట్ట నింపుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వలన కూలీ దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను తొందరగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను ప్రారంభించిన పిఎసి చైర్మన్ బుచ్చిరెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : వెలిమెల రైతు వేదిక పరిధిలో సొసైటీ చైర్మన్ శ్రీ బుచ్చి రెడ్డి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ని లాంచనంగా ప్రారంభించారు ఇందులో భాగంగా వ్యవసాయ అధికారులు కొల్లూరు మాజీ సర్పంచ్ బి యాదయ్య సొసైటీ సీఈవో బుచ్చి రాములు వెలిమల గ్రామ రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.

# తెలంగాణ వీరభద్రీయ వీరముష్టి సంఘము



రామచంద్రపురం మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకొనుటకు సంగారెడ్డి జిల్లా కార్యాలయం భవనముకు జిల్లాలోని సంఘాల ఆధ్యక్షులు హాజరు అయిన సంఘాలు యగు 1.చిట్కూల్ ఆధ్యక్షులు గట్టు నరసింహ 2.ముతంగి ఆధ్యక్షులు గట్టు చిన్న వెంకటేష్ 3.ఇస్నాపూర్ ఆధ్యక్షులు గట్టు శ్రీకాంత్ 4.ఆమీన్ పూర్ ఆధ్యక్షులు మిట్టపల్లి సంజీవ్ కుమార్. 5.రాంచంద్రపురము ఆధ్యక్షులు ఆగుల్లా రవి కుమార్ 6.తెల్లాపూర్ అధ్యక్షులు లక్ష్మి పతి 7.సదాశివాపేట ఆధ్యక్షులు చవ్వ యాదగిరి ఈ సంఘాల ఆధ్యక్షులు మరియు కార్యవర్గ కమిటి మరియు సంఘము సభ్యుల ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కార్యాలయం భవనములో సంగారెడ్డి జిల్లా కమిటీ నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవముగా ఎన్నుకొనబడినది తెలంగాణ వీరబద్రియ వీర ముష్టి సంఘం నూతన కార్యవర్గం ఆధ్యక్షులు ఆగుల్లా మల్లేష్ – కార్యనిర్వాహక ఆధ్యక్షులు, చవ్వ పెద్ద అంతయ్య– ప్రధాన కార్యదర్శి, గట్టు శ్రీకాంత్ – కోశాధికార , గట్టు చిన్న సాయిలు– ఉప కోశాధికారి, సారంగి శ్రీనివాస్ – ఉపాధ్యక్షులు, మిట్టపల్లి సంజీవ్ కుమార్ – గట్టు ఎల్లయ్య , గట్టు శ్రీనివాస – ముఖ్య సలహాదార్లు , గట్టు నరసింహ – మిట్టపల్లి లక్ష్మణ్ , చవ్వ – చిన్నమొగుల్లయ్య, గట్టు బుచ్చయ్య – సహాయ కార్యదర్శులు –దివిటి సురేష్, ఆగుల్లా రవి కుమార్ – పొన్నాల శివులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ – చవ్వ వేణు, సారంగి సంజీవులు – ప్రచార కార్యదర్శి , గట్టు మహేష్ . ఈ విధంగా సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గ కమిటిని పై సంఘాల ఆధ్యక్షులు కార్యవర్గ కమిటి మరియు సంఘము సభ్యులు వీరి ఆందరి సమక్షంలో సంగారెడ్డి జిల్లా కార్యాలయం భవన్ లో జిల్లాకమిటి నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవముగా ఎన్నుకొనబడినది ఈ మేరకు తదుపరి కార్యాచరణ సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గ కమిటీ పరిచయ వేదిక మరియు కేంద్రకమిటి చేతుల మీదుగా పై సంఘాలకు ఆనుభందపత్రాలు స్వీకరించుట పొందుట సంఘాల ఆర్థికపురోఅభివృద్ధి చెందుటకు మరియు ఇతరత్ర ఆంశాల పై చర్చించుట ఈమేరకు త్వరలోనే పటాన్చెరు లో సమావేశం సభ ఏర్పాటు చేయడం జరిగింది.